రైతు భరోసా అందించాలి



ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రైతులందరికీ వ్యవసాయ అవసరాలకు ఆర్థిక సాయం తక్షణం అందించాలి. ఖరీఫ్ సీజన్ సగం పూర్తయింది. ప్రభుత్వ సాయం అందలేదు. పెట్టుబడి సాయం లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతు భరోసా వెంటనే మంజూరు చేసి ఆదుకోవాలి.

– అలపాటి ఉమామహేశ్వరరావు, ఊటుకూరు

తల్లికి వందనం కోసం ఎదురుచూస్తున్నా..



తల్లికి వందనం పథకం ద్వారా చదువుకునే పిల్లలకు ఒక్కొక్కరికీ ప్రతి ఏడాది రూ.15 వేలు ఇస్తామని ఎన్నికల ముందు ప్రకటించారు. నా ముగ్గురు పిల్లలు చదువుకుంటున్నారు. పథకం ద్వారా ఈ ఏడాది రూ.45 వేలు వస్తాయని ఆశగా ఎదురుచూస్తున్నా. ఈఏడాది నుంచి అమలు చేయాలి.

– బాణావత్ బుజ్జి, కిలేశపురం, ఇబ్రహీంపట్నం మండలం

హామీలిచ్చి.. మరిచిపోతే ఎలా?



కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి మహిళకు నెలకు రూ.1500 ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు హామీలు ఇచ్చి మరిచిపోతే ఎలా? రాష్ట్రంలో మహిళలందరూ రూ.1500 ఎప్పుడు ఇస్తారని ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి. మహిళలకు సాయం చేయాలి.

– కె.కుమారి, వెలగలగూడెం,రెడ్డిగూడెం మండలం

రైతు భరోసా ఇవ్వరా?



వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ప్రతి ఏటా ఖరీఫ్ సీజన్‌లో వచ్చే రైతు భరోసా సొమ్ము వంట సాగుకు ఎంతో ఉపయోగపడేది. కూటమి మేనిఫెస్టోలో ఈ సొమ్మును రూ.20 వేలకు పెంచుతామని ఇచ్చిన హామీని నమ్మి రైతులు ఓట్లు వేశారు. సీఎం చంద్రబాబు ఈ హామీ పట్టించుకోకుండా వ్యవహరించడం తగదు. వెంటనే రైతులకు నగదు విడుదల చేయాలి.

– బండి రవికుమార్, రోలుపడి

నిరుద్యోగ భృతి ఇవ్వాలి



హామీల అమలులో భాగంగా నిరుద్యోగులకు చెల్లిస్తామన్న నెలవారీ భృతి వెంటనే మంజూరు చేయాలి. లక్షలాది మంది నిరుద్యోగులు ఉపాధి లేక అల్లాడుతున్నారు. వారిని ఆదుకోడానికి ప్రభుత్వం ముందుకు రావాలి. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ భృతి రూ.3 వేల చొప్పున నిరుద్యోగులందరికీ చెల్లించాలి. ఉద్యోగాలు భర్తీ చేయాలి


– బి. వెంకటేశ్వరరావు, విద్యార్థి సంఘ నాయకుడు, తిరువూరు

నెలకు రూ.1500 ఇవ్వాలి



మహిళలందరికీ నెలకు రూ.1500 చొప్పున ప్రతినెలా ఆర్థిక సాయం అందిస్తామని కూటమి నాయకులు మేనిఫెస్టోలో ప్రకటించారు. ఈ సొమ్ము వస్తుందని ఎంతో ఆశతో ఉన్నాం. ఇచ్చిన హామీ అమలు చేయాలి. వెంటనే మహిళలకు సొమ్ము విడుదల చేయాలి. ఎన్నికల సమయంలో చేసిన ప్రచారాన్ని చేతల్లో నిలబెట్టుకోవాలి.

– నాగేంద్ర, తిరువూరు



సూపర్ దగా

'అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలు పక్కాగా అమలు చేస్తామని కూటమి నాయకులు ఎన్నికల ముందు ఊరూ.. వాడా ప్రచారం చేశారు. ప్రతి రైతుకూ ఏటా రూ.20 వేల ఆర్థిక సహాయం అన్నదాతా సుఖీభవ పథకం కింద అందజేస్తాం.. ఎంత మంది పిల్లలు చదువుతుంటే అంతమందికి ఒక్కొక్కరికి రూ.15 వేల వంతున తల్లికి వందనం పేరిట ఇస్తాం... నిరుద్యోగ భృతిగా రూ. 3 వేలు ఇస్తాం.. ప్రతి మహిళకు నెలకు రూ.1500 ఖాతాలకు జమచేస్తాం.. ఇలా తమ మేనిఫెస్టోలో చేర్చి భారీగా ప్రచారం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు కావస్తున్నా హామీలను అమలు చేయలేదు. ఖరీఫ్ సీజన్ సగం పూర్తయింది. రైతులకు ప్రభుత్వ సాయం అందలేదు. ఇలా చెప్పిన ప్రతి పథకం ఇంత వరకూ అతీ గతీ లేదు. గత ఐదేళ్లలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చెప్పినవి చెప్పినట్లుగా పథకాలన్నీ పక్కాగా అమలు చేసింది. దీంతో ప్రజలు గత ప్రభుత్వం ఇచ్చినట్లుగానే కచ్చితంగా హామీలన్నీ నెరవేర్చాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు.

-జి.కొండూరు(మైలవరం)/తిరువూరు/నూజివీడు

సూపర్ సిక్స్ హామీలు వెంటనే అమలు చేయాలని ప్రజల డిమాండ్



ప్రతి మహిళకు నెలకు రూ.1,500

	నియోజకవర్గాల వారీగా లబ్ధిదారులు	అందాల్సిన సాయం (రూ.)
తిరువూరు	1,21,112	18.17 కోట్లు
మైలవరం	1,44,972	21.74 కోట్లు
నూజివీడు	98,525	14.77 కోట్లు

జగన్ పాలనలో ఒక్కో ఏడాదికి రైతులకు అందిన సాయం

పథకం	నియోజకవర్గం	లబ్ధి (రూ.కోట్లలో)
రైతు భరోసా	తిరువూరు	114.14
	మైలవరం	102.72
	నూజివీడు	188.60



టీడీపీ పాలనలో ఒక్కో ఏడాదికి రైతులకు అందాల్సిన సాయం

	నియోజకవర్గాల వారీగా లబ్ధిదారులు	ఈ ఏడాది అందాల్సిన సాయం (రూ.)
తిరువూరు	29,230	58.46 కోట్లు
మైలవరం	22,235	44.47కోట్లు
నూజివీడు	41,349	82.69 కోట్లు

జగన్ పాలనలో ఒక్కో ఏడాదికి తల్లికి అందిన సాయం

పథకం	నియోజకవర్గం	లబ్ధి (రూ.కోట్లలో)
అమ్మ ఒడి	తిరువూరు	124.25
	మైలవరం	30.94
	నూజివీడు	112.56



టీడీపీ పాలనలో ఒక్కో ఏడాదికి తల్లికి అందాల్సిన సాయం

	నియోజకవర్గాల వారీగా లబ్ధిదారులు	అందాల్సిన సాయం(రూ.)
తిరువూరు	61,210	91.83 కోట్లు
మైలవరం	73,852	110.77 కోట్లు
నూజివీడు	39,169	58.75 కోట్లు



యువతకు నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి

	నియోజకవర్గాల వారీగా లబ్ధిదారులు	అందాల్సిన సాయం (రూ.)
తిరువూరు	71,050	21.32 కోట్లు
మైలవరం	72,729	21.81 కోట్లు
నూజివీడు	95,819	28.74 కోట్లు

అప్పులపాలయ్యాక ఇస్తారా?



ఖరీఫ్ సీజన్ సగం పూర్తయింది. అయినా రైతులకు ఇప్పటివరకు ప్రభుత్వ సాయం అందలేదు. ఎన్నికల ముందు ఇచ్చి న హామీ ప్రకారం రైతులకు రూ.20 వేలు ఇప్పటివరకు ఇవ్వలేదు. పెట్టు బడి కోసం సన్న, చిన్నకారు రైతులు వడ్డీ వ్యాపారుల చుట్టూ తిరుగుతున్నారు. ప్రభుత్వ ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్నారు.

– వెలివల సీతారామయ్య, మిట్టగూడెం, నూజివీడు మండలం

నిరుద్యోగ భృతి ఎప్పుడిస్తారు



ఉద్యోగం వచ్చే వరకు యువతకు నిరుద్యోగ భృతి కింద రూ.3 వేలు ఇస్తానన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చిన వెంటనే ఇవ్వాలా, ఏడాది తరువాత ఇస్తారా అనేది తేల్చి చెప్పాలి. కనీసం నిరుద్యోగులు ఎంతమంది ఉన్నారో గుర్తించే కార్యక్రమాన్ని కూడా ఇప్పటికీ చేపట్టలేదు.

– చాట్ల పుల్లారావు, నూజివీడు

క్లుప్తంగా

స్వచ్ఛతతోనే సంపూర్ణ ఆరోగ్యం

నూజివీడు: పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని ఈఓపీఆర్డీ టి. సరస్వతి అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించారు. తుక్కులూరులో నిర్వహించిన కార్యక్రమంలో ఈఓపీఆర్డీ పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. పంచాయతీ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

దేవస్థానం భూములకు వేలం

ఆగిరిపల్లి: స్థానిక శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం భూములు కౌలుకు అప్పగించేందుకు బుధవారం వేలం నిర్వహించారు. వడ్లమానులోని స్వామి వారికి చెందిన 16.74 ఎకరాల భూమికి ఆలయ కార్యనిర్వహణ అధికారి సురేష్ బాబు ఆధ్వర్యంలో మూడేళ్ల కౌలు కాల పరిమితికి వేలం జరిగింది. సంవత్సరానికి రూ.1.75 వేలు చెల్లించేలా ఆగిరిపల్లికి చెందిన చౌటపల్లి విక్టర్‌బాబుకు వేలం ఖరారు చేశారు.

పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు

నూజివీడు: స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు బుధవారం స్థానిక యూపీహెచ్‌సీలో వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. యూపీహెచ్‌సీ వైద్యురాలు కొలుసు సౌమ్య, మున్సిపల్ కమిషనర్ ఆర్. వెంకటరామిరెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

భూ సమస్య పరిష్కరించాలి

ముసునూరు: రమణక్కపేట పేదల స్వాధీనంలో ఉన్న భూములకు పట్టాలు మంజూరు చేయాలని సీపీఐఎం లిబరేషన్ జిల్లా నేత డి.హరనాథ్ డిమాండ్ చేశారు. బుధవారం పార్టీ మండల కార్యదర్శి వేముల బక్కయ్య ఆధ్వర్యంలో రమణక్కపేట పేదలతో కలిసి ముసునూరులో ధర్నా నిర్వహించారు. తహసీల్దార్ కె.రాజ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు.

దరఖాస్తుల ఆహ్వానం

నూజివీడు: పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో 2024 విద్యా సంవత్సరానికి వివిధ ట్రేడుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రధానాధికారి దేవరకొండ భూషణం బుధవారం తెలిపారు. కళాశాల ఆన్‌లైన్‌లో ఈనెల 26వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 28న ఉదయం 9 గంటలకు కళాశాలలో నిర్వహించే కౌన్సెలింగ్‌కు విద్యార్హతకు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని చెప్పారు.

మంత్రి ఇలాకాలో స్వచ్ఛతా హీ సేవ ఇలా!



నూజివీడులోని ఇందిరా కాలనీలో పేరుకుపోయిన చెత్త



సుతార్ల రామ మందిరం ఎదురు వీధిలో గృహాల మధ్య పడేసిన చెత్త

నూజివీడు: రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాలు, గ్రామాల్లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటే మంత్రి కొలుసు పార్థసారథి ప్రాతినిధ్యం వహిస్తున్న నూజివీడు పట్టణంలో మాత్రం బుధవారం ఎక్కడి చెత్త అక్కడే వదిలివేశారు. పురపాలక సంఘం పరిధిలో పర్మినెంట్, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్‌తో కలిపి సుమారు 150 మంది పారిశుద్ధ్య కార్మికులున్నారు. జ్వరాలతో పట్టణ ప్రజలు సతమతమవుతుండగా పారిశుద్ధ్యం నిర్వహణపై అశ్రద్ధగా ఉండటాన్ని పట్టణ ప్రజలు విమర్శిస్తున్నారు. పారిశుద్ధ్యం మెరుగుపడేలా మున్సిపల్ కమిషనర్ చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

విద్యతోనే బంగారు భవిష్యత్



పోస్టర్ విడుదల చేస్తున్న రవీంద్రనాథ్

మైలవరం: బడి మధ్యలో మానేసి తిరిగి చదువుకోవాలన్న ఆసక్తి కలిగిన వారికి సార్వత్రిక పాఠశాల (ఓపెన్ స్కూల్) దిక్సూచి వంటిదని రాష్ట్ర ఓపెన్ స్కూల్ సమన్వయకర్త పి. రవీంద్రనాథ్ అన్నారు. మైలవరం శ్రీ లీలావతి గిరిజన పాఠశాలలో ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలపై బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓపెన్ స్కూల్ ద్వారా చదువును కొనసాగించి భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. అనంతరం ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాల తీరుతెన్నులు, రికార్డులను పరిశీలించారు. ఓపెన్ స్కూల్ పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా ఓపెన్ స్కూల్ సమన్వయకర్త ఎస్. బాబూరావు, పాఠశాల సమన్వయకర్త ఉడతా లక్ష్మీనారాయణ, సహాయ సమన్వయకర్త జె. రాధాకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

మళ్లీ ప్రారంభమైన గ్రావెల్ తవ్వకాలు



ఎ.కొండూరు మండలం గోపాలపురం నుంచి కాకర్లకు గ్రావెల్‌ను తరలిస్తున్న టిప్పర్

తిరువూరు: ఎ.కొండూరు మండలం గోపాలపురం నుంచి గ్రావెల్ అక్రమ తవ్వకాలు బుధవారం పునః ప్రారంభమయ్యాయి. గత నెలలో అనధికారికంగా చేపట్టిన గ్రావెల్ తవ్వకాలపై 'సాక్షి'లో కథనాలు రావడంతో నిలిపివేసిన నిర్వాహకులు మళ్లీ తవ్వకాలు చేపట్టారు. కాకర్ల సమీపంలోని ఒక ప్రైవేటు కల్యాణ మండపానికి, తెలంగాణ రాష్ట్రంలోని రహదారులకు ఈ గ్రావెల్ తరలిపోతోంది. టిప్పర్ గ్రావెల్ రూ.7 వేల నుంచి రూ.9 వేల ధరకు విక్రయిస్తున్నారు. రాత్రింబవళ్లు 50కి పైగా లారీలతో గ్రావెల్ తరలిస్తున్నా రెవెన్యూ, మైనింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. అక్రమ తవ్వకాలు అరికట్టాలని కోరుతున్నారు.

మానసిక ఆరోగ్యంపై అవగాహన



కొండపల్లి(ఇబ్రహీంపట్నం): మానసిక ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సాంత్వన ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ రామారావు అన్నారు. విజయవాడ వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్యంపై కొండపల్లిలో వైద్య ఆరోగ్య సిబ్బందికి అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మానసిక ఆరోగ్యంపై అవగాహన లేక ప్రజలు అనేక రుగ్మతుల బారిన పడుతున్నారన్నారు. అంగన్‌వాడీలు, ఆశావర్కర్లు తమ పరిధిలో పేదలకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని కోరారు. ఆరోగ్యం పెంపుదలకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

సాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు

ఎంపీపీ గోగులమూడి శ్రీలక్ష్మి



సమావేశంలో మాట్లాడుతన్న ఎంపీపీ శ్రీలక్ష్మి

గంపలగూడెం: ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరద కారణంగా మండలంలో మూడు చెరువులకు ఏర్పడిన గండ్లను వెంటనే పూడ్చి వేసి రైతులకు సాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఎంపీపీ గోగులమూడి శ్రీలక్ష్మి అన్నారు. గంపలగూడెం మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం ఆమె అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ భారీ వర్షాలకు పలు గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది గ్రామాల్లో ప్రత్యేక వైద్యసేవలను అందజేయాలన్నారు. ఏఓ బి. సాయిశ్రీ మాట్లాడుతూ మండలంలో 2,200 హెక్టార్లలో వరి, పత్తి, పెసర పంటలు దెబ్బతిన్నాయని, గ్రామాల్లో సర్వే చేసి రిపోర్టు తయారు చేశామని చెప్పారు. జెడ్పీటీసీ కోట శామ్యూల్ మాట్లాడుతూ విష జ్వరాలకు గురైన ప్రజలు జాయింట్ పెయిన్స్‌తో నెలకుపైగా కర్రల సహాయం లేకుండా నడవలేని పరిస్థితి నెలకొందన్నారు. దీనిపై ప్రజల్లో ఉన్న ఆందోళనను తొలగించాల్సిన భాద్యత వైద్యశాఖపై ఉందన్నారు. మెరుగైన వైద్యం అందజేయాలని కోరారు. పలుశాఖల అధికారులు సమావేశానికి ఎందుకు హాజరుకాలేదని జెడ్పీటీసీ ప్రశ్నించారు. ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓ వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ చెన్నయ్య, తహసీల్దార్ రాజకుమారి, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

పోలిశెట్టిపాడు పాల సొసైటీకి జిల్లా ప్రథమస్థానం



బహుమతి అందుకుంటున్న పోలిశెట్టిపాడు పాల ఉత్పత్తిదారుల సంఘ ప్రతినిధులు

తిరువూరు: పాల సేకరణలో కృష్ణా మిల్క్ యూనియన్ పరిధిలోని ఎ.కొండూరు మండలం పోలిశెట్టిపాడు పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం జిల్లాలో ప్రథమస్థానం సాధించిందని తిరువూరు క్లస్టర్ మేనేజర్ సాంబశివమూర్తి తెలిపారు. చాట్రాయి మండలం తుమ్మగూడెం పాల సొసైటీ జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలవగా, తిరువూరు మండలం కాకర్ల పాల ఉత్పత్తిదారుల సంఘం తిరువూరు క్లస్టర్ స్థాయిలో పాల ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉందని తెలిపారు. ఈ మూడు సంఘాలకు బుధవారం జరిగిన జిల్లా యూనియన్ సర్వసభ్య సమావేశంలో చైర్మన్ చలసాని ఆంజనేయులు బహుమతులు అందజేశారని చెప్పారు.

బోధనా నైపుణ్యాలు మెరుగుపడాలి

నూజివీడు: ఉపాధ్యాయులు తమ వృత్తిలో భాగంగా నిరంతరం బోధనా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని ఎంఈఓ-1 ఎం. సేవియా అన్నారు. మండలంలోని అన్నవరం హైస్కూల్‌లో ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు, పట్టణంలోని ఎస్ఆర్ఆర్ హైస్కూల్‌లో సోషల్ సబ్జెక్టు ఉపాధ్యాయులకు బుధవారం పాఠశాల సముదాయ సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బోధనకు అవసరమైన మేరకు సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా జోడించాలన్నారు.

ఉత్సాహంగా ఎస్‌జీఎఫ్ బాలికల ఆటల పోటీలు

నూజివీడు: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో నూజివీడు మండల స్థాయి బాలికల ఆటల పోటీలను బుధవారం పట్టణంలోని ఎస్ఆర్ఆర్ హైస్కూల్‌లో నిర్వహించారు. వాలీబాల్ కోర్టును హైస్కూల్ హెచ్‌ఎం బి.హేమలత, షటిల్ కోర్టును ఎంఈఓ-2 జమలయ్య, ఖోఖో కోర్టును హైస్కూల్ సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, కబడ్డీ కోర్టును సీనియర్ పీడీ అన్నామణి ప్రారంభించారు. బాలికల విభాగంలో అండర్-14, అండర్-17లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్, యోగా, చెస్ పోటీలను నిర్వహించారు. పీడీలు రవీంద్ర, లక్ష్మి, వనజ, భవాని, అనిత, ఆరతి, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలకు 34 మంది ఎంపిక

నూజివీడు: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలకు పట్టణంలోని త్రివిధ హైస్కూల్‌కు చెందిన 34 మంది బాలికలు ఎంపికయ్యారు. స్థానిక ఎస్ఆర్ఆర్ హైస్కూల్లో ఎస్‌జీఎఫ్ బాలికల ఆటల పోటీలను బుధవారం నిర్వహించారు. వాలీబాల్, కబడ్డీ, షటిల్, ఖోఖో, చదరంగం, యోగా పోటీలను జూనియర్, సీనియర్ విభాగాల్లో నిర్వహించారు. ప్రతి ఆటకు సంబంధించి త్రివిధ స్కూల్ బాలికలు ప్రతిభను కనబరిచి నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని ప్రిన్సిపాల్ సబ్బినేని శ్రీనివాస్, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

వినాయకుడి లడ్డూ @ 9 లక్షలు



నూజివీడు: మిట్టగూడెంలో నవరాత్రుల్లో విశేష పూజలు అందుకున్న విఘ్నేశ్వరుడి లడ్డూ ప్రసాదానికి బుధవారం వేలం నిర్వహించారు. గ్రామానికి చెందిన కొనకాల మాధవరావు రూ.9.09 లక్షలకు వేలంలో లడ్డూను దక్కించుకున్నాడు.

వేతనాలు విడుదల చేయాలని ఆయాల ధర్నా

నూజివీడు: ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఆయాలకు ఐదు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద బుధవారం ఆయాలు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఏఐటీయూసీ నూజివీడు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చాట్ల పుల్లారావు మాట్లాడుతూ ఆయాల సమస్యలను పరిష్కరించాలని, వారిని నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీఓ వై. భవానీశంకరికి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఆయాలు పాల్గొన్నారు.

కనులవిందుగా నంద దీపోత్సవం

గంపలగూడెం: గంపలగూడెం షిర్డీ సాయిబాబా ధ్యాన నిలయంలో పౌర్ణమి సందర్భంగా బుధవారం రాత్రి నంద దీపోత్సవం కనులవిందుగా నిర్వహించారు. బాబా ఉత్సవమూర్తిని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీలో ఉంచి భక్తులు నంద దీపాలతో వెంటరాగా మందిరం చుట్టూ 11 ప్రదక్షిణలు చేశారు. అనంతరం బాబాకు విశేష పూజ, హారతి ఇచ్చారు.

రైతు భరోసా అందించాలి



ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేర కు రైతులందరికీ వ్యవసాయ అవసరాలకు ఆర్థిక సా యం తక్షణం అందించాలి. ఖరీఫ్ సీజన్ సగం పూర్తయింది. ప్రభుత్వ సాయం అందలేదు. పెట్టుబడి సాయం లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతు భరోసా వెంటనే మంజూరు చేసి ఆదుకోవాలి.

– అలపాటి ఉమామహేశ్వరరావు, ఊటుకూరు

తల్లికి వందనం కోసం ఎదురుచూస్తున్నా..



తల్లికి వందనం పథకం ద్వారా చదువుకునే పిల్లలకు ఒక్కొక్కరికీ ప్రతి ఏడాది రూ.15 వేలు ఇస్తామని ఎన్నికల ముందు ప్రకటించారు. నా ముగ్గురు పిల్లలు చదువుకుంటున్నారు. పథకం ద్వా రా ఈ ఏడాది రూ.45 వేలు వస్తాయని ఆశగా ఎదురుచూస్తున్నా. ఈఏడాది నుంచి అమలు చేయాలి.

–బాణావత్ బుజ్జి, కిశేశపురం, ఇబ్రహీంపట్నం మండలం

హామీలిచ్చి..మరిచిపోతే ఎలా?



కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి మహిళకు నెలకు రూ.1500 ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు హామీలు ఇచ్చి మరిచిపోతే ఎలా? రాష్ట్రంలో మహిళలందరూ రూ.1500 ఎప్పుడు ఇస్తారని ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి. మహిళలకు సాయం చేయాలి.

–కె.కుమారి, వెలగలగూడెం,రెడ్డిగూడెం మండలం

రైతు భరోసా ఇవ్వరా?



వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ప్రతి ఏటా ఖరీఫ్ సీజన్‌లో వచ్చే రైతు భరోసా సొమ్ము పంట సాగుకు ఎంతో ఉపయోగపడేది. కూటమి మేనిఫెస్టోలో ఈ సొమ్మును రూ.20 వేలకు పెంచుతామని ఇచ్చిన హామీ నమ్మి రైతులు ఓట్లు వేశారు. సీఎం చంద్రబాబు ఈ హామీ పట్టించుకోకుండా వ్యవహరించడం తగదు. వెంటనే రైతుభరోసా నగదు విడుదల చేయాలి.

–బండి రవికుమార్, రోలుపడి

నిరుద్యోగ భృతి ఇవ్వాలి



హామీల అమలులో భాగంగా నిరుద్యోగులకు చెల్లిస్తామన్న నెలవారీ భృతి వెంటనే మంజూరు చేయాలి. లక్షలాది మంది నిరుద్యోగులు ఉపాధి లేక అల్లాడుతున్నారు. వారిని ఆదుకోడానికి ప్రభుత్వం ముందుకు రావాలి. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ భృతి రూ.3 వేల చొప్పున నిరుద్యోగులందరికీ చెల్లించాలి. ఉద్యోగాలు భర్తీ చేయాలి


–బి. వెంకటేశ్వరరావు, విద్యార్థి సంఘ నాయకుడు, తిరువూరు

నెలకు రూ.1500 ఇవ్వాలి



మహిళలందరికీ నెలకు రూ.1500 చొప్పున ప్రతినెలా ఆర్థిక సాయం అందిస్తామని కూటమి నాయకులు మేనిఫెస్టోలో ప్రకటించారు. ఈ సొమ్ము వస్తుందని ఎంతో ఆశతో ఉన్నాం. ఇచ్చిన హామీ అమలు చేయాలి. వెంటనే మహిళలకు సొమ్ము విడుదల చేయాలి. ఎన్నికల సమయంలో చేసిన ప్రచారాన్ని చేతల్లో నిలబెట్టుకోవాలి.

–నాగేంద్ర, తిరువూరు



సూపర్ దగా

'అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలు పక్కాగా అమలు చేస్తామని కూటమి నాయకులు ఎన్నికల ముందు ఊరూ.. వాడా ప్రచారం చేశారు. ప్రతి రైతుకూ ఏటా రూ.20 వేల ఆర్థిక సహాయం అన్నదాతా సుఖీభవ పథకం కింద అందజేస్తాం.. ఎంత మంది పిల్లలు చదువుతుంటే అంతమందికి ఒక్కొక్కరికి రూ.15 వేల వంతున తల్లికి వందనం పేరిట ఇస్తాం... నిరుద్యోగ భృతిగా రూ. 3 వేలు ఇస్తాం.. ప్రతి మహిళకు నెలకు రూ.1500 ఖాతాలకు జమచేస్తాం.. ఇలా తమ మేనిఫెస్టోలో చేర్చి భారీగా ప్రచారం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు కావస్తున్నా హామీలను అమలు చేయలేదు. ఖరీఫ్ సీజన్ సగం పూర్తయింది. రైతులకు ప్రభుత్వ సాయం అందలేదు. ఇలా చెప్పిన ప్రతి పథకం ఇంత వరకూ అతీ గతీ లేదు. గత ఐదేళ్లలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చెప్పినవి చెప్పినట్లుగా పథకాలన్నీ పక్కాగా అమలు చేసింది. దీంతో ప్రజలు గత ప్రభుత్వం ఇచ్చినట్లుగానే కచ్చితంగా హామీలన్నీ నెరవేర్చాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు.

-జి.కొండూరు(మైలవరం)/తిరువూరు/నూజివీడు

సూపర్ సిక్స్ హామీలు వెంటనే అమలు చేయాలని ప్రజల డిమాండ్



ప్రతి మహిళకు నెలకు రూ.1,500

	నియోజకవర్గాల వారీగా లబ్ధిదారులు	అందాల్సిన సాయం (రూ.)
తిరువూరు	1,21,112	18.17 కోట్లు
మైలవరం	1,44,972	21.74 కోట్లు
నూజివీడు	98,525	14.77 కోట్లు

జగన్ పాలనలో ఒక్కో ఏడాదికి రైతులకు అందిన సాయం

పథకం	నియోజకవర్గం	లబ్ధి (రూ.కోట్లలో)
రైతు భరోసా	తిరువూరు	114.14
	మైలవరం	102.72
	నూజివీడు	188.60



టీడీపీ పాలనలో ఒక్కో ఏడాదికి రైతులకు అందాల్సిన సాయం

	నియోజకవర్గాల వారీగా లబ్ధిదారులు	ఈ ఏడాది అందాల్సిన సాయం (రూ.)
తిరువూరు	29,230	58.46 కోట్లు
మైలవరం	22,235	44.47కోట్లు
నూజివీడు	41,349	82.69 కోట్లు



యువతకు నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి

	నియోజకవర్గాల వారీగా లబ్ధిదారులు	అందాల్సిన సాయం (రూ.)
తిరువూరు	71,050	21.32 కోట్లు
మైలవరం	72,729	21.81 కోట్లు
నూజివీడు	95,819	28.74 కోట్లు

జగన్ పాలనలో ఒక్కో ఏడాదికి తల్లికి అందిన సాయం

పథకం	నియోజకవర్గం	లబ్ధి (రూ.కోట్లలో)
అమ్మ ఒడి	తిరువూరు	124.25
	మైలవరం	30.94
	నూజివీడు	112.56



టీడీపీ పాలనలో ఒక్కో ఏడాదికి తల్లికి అందాల్సిన సాయం

	నియోజకవర్గాల వారీగా లబ్ధిదారులు	అందాల్సిన సాయం(రూ.)
తిరువూరు	61,210	91.83 కోట్లు
మైలవరం	73,852	110.77 కోట్లు
నూజివీడు	39,169	58.75 కోట్లు

అప్పులపాలయ్యాక ఇస్తారా?



ఖరీఫ్ సీజన్ సగం పూర్తయింది. అయినా రైతులకు ఇప్పటివరకు ప్రభుత్వ సాయం అందలేదు. ఎన్నికల ముందు ఇచ్చి న హామీ ప్రకారం రైతులకు రూ.20 వేలు ఇప్పటివరకు ఇవ్వలేదు. పెట్టు బడి కోసం సన్న, చిన్నకారు రైతులు వడ్డీ వ్యాపారుల చుట్టూ తిరుగుతున్నారు. ప్రభుత్వ ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్నారు.

– వెలివల సీతారామయ్య, మిట్టగూడెం, నూజివీడు మండలం

నిరుద్యోగ భృతి ఎప్పుడిస్తారు



ఉద్యోగం వచ్చే వరకు యువతకు నిరుద్యోగ భృతి కింద రూ.3 వేలు ఇస్తానన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చిన వెంటనే ఇవ్వాలా, ఏడాది తరువాత ఇస్తారా అనేది తేల్చి చెప్పాలి. కనీసం నిరుద్యోగులు ఎంతమంది ఉన్నారో గుర్తించే కార్యక్రమాన్ని కూడా ఇప్పటికీ చేపట్టలేదు.

– చాట్ల పుల్లారావు, నూజివీడు

క్లుప్తంగా

నిత్యావసరాలు పంపిణీ

మూలపాడు(ఇబ్రహీంపట్నం): మూలపాడు ఆంజనేయ కాలనీలో వరదముంపు బాధితులు 116 మందికి కేబీఎన్ కళాశాల పూర్వ విద్యార్థులు నిత్యావసర సరుకులు, వంట సామగ్రి బుధవారం పంపిణీ చేశారు. కళాశాల పూర్వ విద్యార్థుల కమిటీ అధ్యక్షుడు తాడిపత్రి మధు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

మాజీ జెడ్పీటీసీ వెంకటేశ్వరరావు మృతి



కొండపల్లి(ఇబ్రహీంపట్నం): కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ జెడ్పీటీసీ బొర్రా వెంకటేశ్వరరావు (84) గుండెపోటుతో బుధవారం తెల్లవారుజామున మృతిచెందారు. ఆయన మృతదేహాన్ని పీసీసీ అధ్యక్షురాలు షర్మిల, ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాద్, మాజీ మంత్రి దేవినేని ఉమా, పలువురు మాజీ ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులు సందర్శించి నివాళులర్పించారు. ఆయన పెద్ద కుమారుడు బొర్రా కిరణ్ ప్రస్తుతం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.

శ్రీశ్రీ విద్యా సంస్థలు 2.5 లక్షల చెక్కు అందజేత

విస్సన్నపేట: వరద బాధితుల సహాయార్థం స్థానిక శ్రీశ్రీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.2,50,000 చెక్కును బుధవారం అందజేశారు.ఏపీ ప్రైవేట్ స్కూల్స్ (డెమోక్రటిక్) రాష్ట్ర ప్రెసిడెంట్ గొల్లపూడి మోహనరావు చేతుల మీదుగా సంబంధిత చెక్కును అందజేశారు. శ్రీశ్రీ విద్యాసంస్థల డైరెక్టర్లు నెక్కళపు వెంకట్, రాజేంద్రప్రసాద్, పూర్ణ చంద్రారెడ్డి, రాజేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

వరద బాధితులకు వితరణ

గంపలగూడెం: తోటమూల గీతాంజలి ఇంగ్లిష్ మీడియం స్కూల్ విద్యార్థులు వరద బాధితుల సహాయార్థం రూ.లక్ష విరాళాలు సేకరించి బుధవారం ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ జిల్లా చైర్మన్ మోహన్‌రావుకు అందజేశారు.

దరఖాస్తుల ఆహ్వానం

నూజివీడు: పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో 2024 విద్యా సంవత్సరానికి వివిధ ట్రేడుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రధానాధికారి దేవరకొండ భూషణం బుధవారం తెలిపారు. కళాశాల ఆన్‌లైన్‌లో ఈనెల 26వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 28న ఉదయం 9 గంటలకు కళాశాలలో నిర్వహించే కౌన్సెలింగ్‌కు విద్యార్హతకు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు.

సాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు

ఎంపీపీ గోగులమూడి శ్రీలక్ష్మి

గంపలగూడెం: ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరద కారణంగా మండలంలో మూడు చెరువులకు ఏర్పడిన గండ్లను వెంటనే పూడ్చి వేసి రైతులకు సాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఎంపీపీ గోగులమూడి శ్రీలక్ష్మి అన్నారు. గంపలగూడెం మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం ఆమె అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ భారీ వర్షాలకు పలు గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది గ్రామాల్లో ప్రత్యేక వైద్యసేవలను అందజేయాలన్నారు. ఏఓ బి. సాయిశ్రీ మాట్లాడుతూ మండలంలో 2,200 హెక్టార్లలో వరి, పత్తి, పెసర పంటలు దెబ్బతిన్నాయని, గ్రామాల్లో సర్వే చేసి రిపోర్టు తయారు చేశామని చెప్పారు. జెడ్పీటీసీ కోట శామ్యూల్ మాట్లాడుతూ విష జ్వరాలకు గురైన ప్రజలు జాయింట్ పెయిన్స్‌తో నెలకుపైగా కర్రల సహాయం లేకుండా నడవలేని పరిస్థితి నెలకొందన్నారు. దీనిపై ప్రజల్లో ఉన్న ఆందోళనను తొలగించాల్సిన బాధ్యత వైద్యశాఖపై ఉందన్నారు. మెరుగైన వైద్యం అందజేయాలని కోరారు. పలుశాఖల అధికారులు సమావేశానికి ఎందుకు హాజరుకాలేదని జెడ్పీటీసీ ప్రశ్నించారు. ఎన్ఆర్ ఈజీస్ ఏపీఓ వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ చెన్నయ్య, తహసీల్దార్ రాజకుమారి, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీలక్ష్మి

విద్యతోనే బంగారు భవిష్యత్

మైలవరం: బడి మధ్యలో మానేసి తిరిగి చదువుకోవాలన్న ఆసక్తి కలిగిన వారికి సార్వత్రిక పాఠశాల (ఓపెన్ స్కూల్) దిక్సూచి వంటిదని రాష్ట్ర ఓపెన్ స్కూల్ సమన్వయకర్త పి. రవీంద్రనాథ్ అన్నారు. మైలవరం శ్రీ లీలావతి గిరిజన పాఠశాలలో ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలపై బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓపెన్ స్కూల్ ద్వారా చదువును కొనసాగించి భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. అనంతరం ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాల తీరుతెన్నులు, రికార్డులను పరిశీలించారు. ఓపెన్ స్కూల్ పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా ఓపెన్ స్కూల్ సమన్వయకర్త ఎన్. బాబూరావు, పాఠశాల సమన్వయకర్త ఉడతా లక్ష్మీనారాయణ, సహాయ సమన్వయకర్త జె. రాధాకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు



పోస్టర్ విడుదల చేస్తున్న రవీంద్రనాథ్


మళ్లీ ప్రారంభమైన గ్రావెల్ తవ్వకాలు

తిరువూరు: ఎ.కొండూరు మండలం గోపాలపురం నుంచి గ్రావెల్ అక్రమ తవ్వకాలు బుధవారం పునః ప్రారంభమయ్యాయి. గత నెలలో అనధికారికంగా చేపట్టిన గ్రావెల్ తవ్వకాలపై 'సాక్షి'లో కథనాలు రావడంతో నిలిపివేసిన నిర్వాహకులు మళ్లీ తవ్వకాలు చేపట్టారు. కాకర్ల సమీపంలోని ఒక ప్రైవేటు కల్యాణ మండపానికి, తెలంగాణ రాష్ట్రంలోని రహదారులకు ఈ గ్రావెల్ తరలిపోతోంది. టిప్పర్ గ్రావెల్ రూ.7 వేల నుంచి రూ.9 వేల ధరకు విక్రయిస్తున్నారు. రాత్రింబవళ్లు 50కి పైగా లారీలతో గ్రావెల్ తరలిస్తున్నా రెవెన్యూ, మైనింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. అక్రమ తవ్వకాలు అరికట్టాలని కోరుతున్నారు.



ఎ.కొండూరు మండలం గోపాలపురం నుంచి కాకర్లకు గ్రావెల్‌ను తరలిస్తున్న టిప్పర్

మైలవరం ఏసీపీగా ప్రసాదరావు



మైలవరం/ విజయవాడ స్పోర్ట్స్: మైలవరం డివిజన్ ఏసీపీగా వై. ప్రసాదరావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఏసీపీ ప్రసాదరావు ఇంటిలిజెన్స్ విభాగం నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర బాబును మర్యాదపూర్వకంగా కలుసుకుని మొక్కను అందజేశారు.

కాలినడకన స్వామి సన్నిధికి

మేడూరు(గంపలగూడెం): హనుమాన్ భక్తమండలి ఆధ్వర్యంలో గంపలగూడెం రామాలయం నుంచి మేడూరు వీరాంజనేయస్వామి ఆలయం వరకు భక్తులు బుధవారం పాదయాత్ర నిర్వహించారు. కాలినడకన ఆలయానికి చేరుకుని స్వామికి పూజలు జరిపారు. 108 పాదయాత్రల్లో భాగంగా 15వ పర్యాయం పౌర్ణమి సందర్భంగా కాలినడకన వీరాంజనేయస్వామి ఆలయానికి వెళ్లామని భక్త మండలి సభ్యులు తెలిపారు.

కనులవిందుగా వేణుగోపాలుని కల్యాణం



నెమలి(గంపలగూడెం): నెమలి వేణుగోపాలస్వామి ఆలయంలో బుధవారం స్వామి వారి మాస కల్యాణం వైభవంగా జరిపారు. ఆలయ ప్రధాన అర్చకులు తిరునగరి గోపాలాచార్యులు, అర్చక బృందం చే సత్యభామ, రుక్మిణీదేవి సమేత వేణుగోపాల స్వామి కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆరుగురు దంపతులు పీటలపై కూర్చుని కన్యాదానం చేశారు. పలువురు భక్తులు పాల్గొన్నారు.

చెరువు కాదు.. వర్షం నీటి నిల్వ



జి.కొండూరు: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కందులపాడు గ్రామంలో ఇళ్ల మధ్యలో ఉన్న నాలుగు ఎకరాలకుపైగా ఖాళీ స్థలంలో వర్షం నీరు పెద్దఎత్తున నిలిచిపోయింది. చెరువులా కనిపిస్తున్న ఈ నీరు రోజుల తరబడి నిల్వ ఉండటంతో మురుగు నీరుగా మారుతోంది. నీరు నిల్వ ఉన్న స్థలానికి రెండు వైపులా రహదారి, ఒక వైపు నివాసాలు, మరో వైపు ప్రైవేటు వెంచర్ ఉండడంతో నీరుపోయే దారిలేక 20 రోజులుగా అక్కడే నిలిచిపోయింది. ఈ నీటి నుంచి దుర్వాసన వస్తోంది. దోమలకు ఆవాసంగా మారింది. ఇప్పటికే గ్రామంలో జ్వరాలు వ్యాపించి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి నిల్వ ఉన్న నీటి తొలగింపునకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

పోలిశెట్టిపాడు పాల సొసైటీకి జిల్లా ప్రథమస్థానం

తిరువూరు: పాల సేకరణలో కృష్ణా మిల్క్ యూనియన్ పరిధిలోని ఎ.కొండూరు మండలం పోలిశెట్టిపాడు పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం జిల్లాలో ప్రథమస్థానం సాధించిందని తిరువూరు క్లస్టర్ మేనేజర్ సాంబశివమూర్తి తెలిపారు. చాట్రాయి మండలం తుమ్మగూడెం పాల సొసైటీ జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలవగా, తిరువూరు మండలం కాకర్ల పాల ఉత్పత్తిదారుల సంఘం తిరువూరు క్లస్టర్ స్థాయిలో పాల ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉందని తెలిపారు. ఈ మూడు సంఘాలకు బుధవారం జరిగిన జిల్లా యూనియన్ సర్వసభ్య సమావేశంలో చైర్మన్ చలసాని ఆంజనేయులు బహుమతులు అందజేశారని చెప్పారు.



ఆంజనేయులు నుంచి బహుమతి అందుకుంటున్న పాల ఉత్పత్తిదారుల సంఘ ప్రతినిధులు

మానసిక ఆరోగ్యంపై అవగాహన

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): మానసిక ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సాంత్వన ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ రామారావు అన్నారు. విజయవాడ వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్యంపై కొండపల్లిలో వైద్య ఆరోగ్య సిబ్బందికి అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మానసిక ఆరోగ్యంపై అవగాహన లేక ప్రజలు అనేక రుగ్మతుల బారిన పడుతున్నారన్నారు. అంగన్‌వాడీలు, ఆశావర్కర్లు తమ పరిధిలో పేదలకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని కోరారు. ఆరోగ్యం పెంపుదలకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్న అంగన్‌వాడీలు, ఆశాలు

గంగమ్మ ఒడికి గణనాథులు


మైలవరం/ఇబ్రహీంపట్నం: వినాయక చవితి చలువ పందిళ్లలో ఏర్పాటు చేసిన గణనాథులు 12 రోజులు పూజలందుకుని బుధవారం నిమజ్జనానికి తరలివెళ్లారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలపై వినాయకుని ప్రతిమలను ఉంచి బ్యాండ్ మేళాలు, డీజే సౌండ్ సిస్టంతో భక్తుల కోలాహలం మధ్య ఊరేగించారు. అనంతరం కాలువల్లో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా పలుచోట్ల అన్నదానాలు జరిగాయి.

ఊటుకూరు(గంపలగూడెం): ఊటుకూరులోని దుందిరాలపాడు రహదారిలో నవరాత్రి శిబిరంలో మహాఅన్నదానం నిర్వహించారు.





ఏపీఓఎస్ఎస్ స్టడీ సెంటర్ ఏర్పాటు



ఇబ్రహీంపట్నం: ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ (ఏపీఓఎస్ఎస్) స్టడీ సెంటర్ స్థానిక జాకీర్ హుస్సేన్ కళాశాలలో ఏర్పాటు చేశామని కళాశాల కరస్పాండెంట్ నజీబ్‌పాషా తెలిపారు. ఏపీఓఎస్ఎస్ రాష్ట్ర, జిల్లా కో–ఆర్డినేటర్లు రవీంద్రనాథ్, ఎన్.బాబూరావుతో కలిసి కళాశాలలో బుధవారం వాల్‌పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. 2024–25 ఏడాదికి కళాశాలలో అర్హతగల వారు ఎటువంటి విద్యార్హత లేనప్పటికీ డైరెక్ట్ టెన్త్ క్లాస్, డిగ్రీ చదవవచ్చన్నారు. పూర్తి వివరాలకు కళాశాలలో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో కో–ఆర్డినేటర్ అబ్దుల్ ముజీబ్‌పాషా, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు సర్టిఫికెట్ల అందజేత

మైలవరం: విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవ కూడా చేయాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు అన్నారు. మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో 40 మంది విద్యార్థులకు సర్వీస్ (సేవా) సర్టిఫికెట్లను ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పారావు, మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కోయ సుధతో కలిసి బుధవారం అందజేశారు. నార్త్ సౌత్ ఫౌండేషన్ స్కాలర్‌షిప్ కో–ఆర్డినేటర్ గూడూరు నాగిరెడ్డి పాల్గొన్నారు.